www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 25 అక్టోబర్ 2025

5

చిత్తూరు



వరసిద్ధుని సేవలో పాట్నా హైకోర్టు న్యాయమూర్తి

ప్రజాశక్తి- ఐరాల: శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారిని శుక్రవారం పాట్నా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అరుణ్ కుమార్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వీరికి ఆలయ సూపరింటెండెంట్ కోదండపాణి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు, శేషవస్త్రం, చిత్రపటాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, చిత్తూరు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



న్యాయమూర్తికి చిత్రపటాన్ని అందిస్తున్న కోదండపాణి

ఐదుగురిపై నేర నిరూపణ

- 27న శిక్ష ఖరారు



డబుల్ మర్డర్ కేసులో ప్రధాన నిందితుడు చంద్రశేఖర్ (చింటూ)ను కోర్టుకు తీసుకొస్తున్న పోలీసులు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: భారీ పోలీసు భద్రత నడుమ నగర మేయర్ కఠారి అనురాధ, కఠారి మోహన్ డబుల్ మర్డర్ కేసు శుక్రవారం జిల్లా తొమ్మిదో అదనపు న్యాయమూర్తి తుది తీర్పును వెలువరించారు. డబుల్ మర్డర్ కేసు తుది తీర్పు నేపథ్యంలో జిల్లా కోర్టు ఎదుట భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. మాజీ నగర పాలక ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, తెలుగుదేశం శ్రేణులు, ఈ కేసులో ప్రధాన నిందితుడు చంద్రశేఖర్ (చింటూ), డబుల్ మర్డర్ కేసులో నిందితుల బంధువులు పెద్దసంఖ్యలో జిల్లా కోర్టుకు చేరుకున్నారు. చిత్తూరు నగర మాజీ దివంగత మేయర్ కఠారి అనురాధ, కఠారి మోహన్ హత్య కేసులో తుది తీర్పు 9 అదనపు జడ్జి, 6 ఇన్‌చార్జి అదనపు జడ్జి శ్రీనివాసరావు డబుల్ మర్డర్ కేసులో పూర్వాపరాలను పరిశీలించి సాక్షాధారల మేరకు ఏ 1 నుండీ ఏ 5 వరకు ఈ కేసులో దోషులుగా నిర్ధారించారు. ఏ 6 నుండీ ఏ 23 వరకు ఉన్న ముద్దాయిలపై కేసును కొట్టివేసింది. వీరికి సంబంధించిన బెయిల్ బాండ్లు ఆరునెలల పాటు అమల్లో ఉండాలని కోర్టు ఆదేశించింది. శిక్షపడ్డ ముద్దాయిలు ఏ 1. చంద్రశేఖర్ (చింటూ) ఏ 2 వెంకటాచలపతి, ఏ 3 విజయప్రకాష్‌రెడ్డి, ఏ 4 మంజునాథ్, ఏ 5 వెంకటేష్‌లు. ఈ కేసులు ముద్దాయిలుగా కోర్టు నిర్ధారించిన నిందితులకు ఈనెల 27వ తేదీ శిక్ష ఖరారు చేయనున్న నేపథ్యంలో శిక్ష పడ్డ ఐదుగురు నిందితులను పోలీసు భద్రత నడుమ చిత్తూరు జిల్లా జైల్‌కు తరలించారు.

నాయస్థానాలపై నమ్మకముంది

చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత

న్యాయస్థానాలపై తమకు నమ్మకముందని, నేరస్తులకు కఠిన శిక్ష పడుతుందని కఠారి దంపతుల కోడలు చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత తెలిపారు. తన అత్తమామలను నగర పాలక సంస్థ కార్యాలయంలో అత్యంత దారుణంగా హత్య చేసిన నిందితులకు ఉరి శిక్ష పడాలని కోరుకుంటున్నట్లు జిల్లా కోర్టు అవరణంలో మీడియాకు తెలియజేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే నిందితులకు కఠిన శిక్ష పడాలన్నారు.



దివంగత మాజీ మేయర్ కఠారి అనురాధ కుటుంబ సభ్యులు

వర్షం తెచ్చిన కష్టం

- స్తంభించిన రాకపోకలు
- ఇళ్లకు పరిమితమైన విద్యార్థులు
- పంటను అమ్ముకోలేక రైతుల అవస్థలు
- మేత లేక కొట్టాల్లోనే పశువులు
- బురదమయంగా మారిన రోడ్లు



ఉధృతంగా ప్రవహిస్తున్న కౌండిన్య నది

ప్రజాశక్తి- పలమనేరు రూరల్ (గంగవరం)

పలమనేరు రూరల్ మండల పరిధిలోని ఊసరపెంట, కరడిమడుగు, బయప్పగారిపల్లి, పందెరుపల్లి, వడ్డూరు, పెంగరికుంట, ఎస్‌టి కాలనీ, పెనగరగుంట గ్రామాలు పట్టణానికి దూరంగా అటవీ ప్రాంతం సమీపంలో ఉన్నాయి. ఇటీవల వరుసగా కురుస్తున్న వర్షాలకు ఈ గ్రామాలకు వెళ్లే రోడ్లు అన్ని మట్టిరోడ్డు కావడంతో బురదమయంగా మారి ప్రజల రాకపోకలు ఇబ్బందిగా మారింది. అంతేకాకుండా వర్షాలకు కౌండిన్య నదీ ఉధృతంగా ప్రవహిస్తుండంతో నదికి ఇరువైపుల ఉన్న గ్రామాల ప్రజలకు రాకపోకలు సాగించలేక గ్రామాలకే పరితమయ్యారు. చాలా ప్రాంతాల్లో నదికి చెక్ డ్యాంలు లేకపోవడంతో అన్ని చెరువులు నిండి మొరవలు పారడంతో నీరు రోడ్లపై ప్రవహిస్తోంది. అంతేకాకుండా పంటపొలాల్లోనూ వరద నీరు చేరి పంట సైతం నాశనమవుతోంది. ఇటువంటి పరిస్థితలోనూ పండిన కాస్తోకూస్తో పంటలను పట్టణానికి తరలించలేని పరిస్థితి. పశువులకు సైతం మేత దొరకని దుస్థితి నెలకొంది.



అధ్వానంగా ఉన్న మట్టి రోడ్డు

కరిడిమడుగు గ్రామానికి చెందిన మునిరత్నం మాట్లాడుతూ తమ గ్రామం నుంచి ప్రభుత్వ కార్యాలయాలు, రేషన్ దుకాణం, ఏది కావాలన్నా కొట్టూరు గ్రామానికి వెళ్లాల్సిందేనని, కొటూరుకి వెళ్లే మూడు కిలో మీటర్ల మార్గం పూర్తిగా బురదమయంగా మారి ప్రయాణించాలంటే భయపడేలా ఉందని తెలిపారు. గత పది రోజులగా గ్రామంలోనే ఉన్నామని ద్విచక్రవాహనలు కూడా వెళ్లే పరిస్థితి లేదని తెలిపారు.



రైతు స్వతంత్ర నాయుడు మాట్లాడుతూ ఏడు సంవత్సరాల క్రితం గత తెలుగుదేశం ప్రభుత్వంలో తమ గ్రామాలకు రోడ్లు మంజూరై రోడ్లు మరమ్మతులు చేశారని, ఎన్నికల రావడంతో ఆ పనుల నిలిచిపోయి రోడ్లు పూర్తిగా పాడైపోయానని తెలిపారు. రోడ్లు బాగాలేక విద్యార్థులు పాఠశాలలకు వెళ్లకుండా గ్రామాలలోని ఉండిపోతున్నారని తెలిపారు. అంతేకాకుండా తామ పండించిన వరి పంటలు పూర్తిగా జలమయమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు.



రైతు మొగిలనప్ప మాట్లాడుతూ తమ పొలం ఏటి కట్టవైపు ఉందని నదిలో నీరు ఉధృతంగా ప్రవహిస్తుండంతో పశువులకు మేత కూడా కోసుకుని రాలేకపోతున్నామని, గత పది రోజులుగా పశువులకు కొట్టాలకే పరిమితమయ్యాయని వాపోయారు. గ్రామ పొలిమేరలో నీట మునిగిన గడ్డిని సేకరించి ఆవులకు పెడ్డుతున్నామని, చాలీచాలని గడ్డితో గతంలో రోజుకు 10 లీటర్ల పాలిస్తున్న పశువులు ప్రస్తుతం మూడు, నాలుగు లీటర్ల పాలు మాత్రమే ఇస్తున్నాయని తెలిపారు. పశుగ్రాస ఎక్కువగా ఉన్న వర్షాలు ఎక్కువ కావడంతో ఈ దుస్థితి నెలకొందని చెబుతున్నారు.



రైతు మురుగప్ప మాట్లాడుతూ తమ పండించిన పంటలు పూర్తిగా నీట మునిగాయని, చేతికొచ్చిన పంటలు మార్కెట్‌కి తరలించడానికి వీలుకాకుండా పోవడంతో పంటలను అలాగే వదిలేశామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిసర ప్రాంతాలలో నదికి నీరు ఎక్కువగా ప్రవహిస్తుందని, చెక్ డ్యాం లేకపోవడంతో సమస్య తీవ్రంగా ఉందని తెలిపారు. చెక్ డ్యాంలు కడితే తప్ప తమ గ్రామాల సమస్యల పరిష్కారం కాదని, బురదమయంగా మారిన రోడ్లను సైతం బాగు చేయాలని కోరారు.



నేడు వక్ఫ్ బోర్డ్ కంప్యూటీకరణపై అవగాహన

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డు రికార్డుల కంప్యూటరీకరణపై ఓరియంటేషన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాకు చెందిన ముతవల్లీలు, నిర్వహణ కమిటీల కోసం వక్ఫ్ రికార్డుల కంప్యూటరీకరణపై ఓరియంటేషన్ కార్యక్రమం శనివారం స్థానిక కలెక్టరేట్లోనే వివేక్ భవన్‌లో సమావేశ మందిరంలో ఉదయం 10 గంటలకు నిర్వహించడం జరుగుతుందని, జిల్లా కలెక్టర్, ఏపీ వక్ఫ్ బోర్డు సీఈవో షేక్ మహ్మద్ అలీ, తదితరులు పాల్గొంటారని తెలిపారు.

ప్రజాదర్బార్‌లో వినతుల స్వీకరణ



ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న మేయర్ అముద

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ వారి కార్యాలయం ప్రజాదర్బార్‌లో శుక్రవారం 'ప్రజా సమస్యల పరిష్కారవేదిక' (పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. నగర మేయర్ ఎస్.అముద, ఎంఈ వెంకట రామిరెడ్డి, గుడిపాల ఎంపీడీవో శిరీష, చిత్తూరు రూరల్ ఎంపీడీవో శ్రీనివాసులు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. చిత్తూరు అర్బన్, గుడిపాల, చిత్తూరు రూరల్ మండలాలకు సంబంధించిన ప్రజలు తమ సమస్యలపైన వినతులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్, రెవెన్యూ, మున్సిపల్ శాఖలకు సంబంధించి మొత్తం 12 వినతులు అందాయి. పలు సమస్యలను అక్కడికక్కడే సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. కార్యక్రమంలో హౌసింగ్ డీఈ శ్రీధర్, మున్సిపల్ డీఈ వెంకట రమణ, టిడిపి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

రూ.1.60 కోట్ల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ శ్రీకాంత్

ప్రజాశక్తి- కుప్పం: కుప్పం నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాలకు సంబంధించి 64 మందికి రూ.1.60 కోట్ల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ మునిరత్నం శుక్రవారం పంపిణీ చేశారు. వివిధ ఆరోగ్య సమస్యల నేపథ్యంలో మెరుగైన వైద్యం కోసం ఆర్థిక సాయం చేయాలంటూ దరఖాస్తు చేసుకున్న 64 మందికి సీఎంఆర్ ద్వారా ఆర్థిక సాయం చేసినట్లు ఎమ్మెల్సీ తెలిపారు. ఇప్పటికే నియోజకవర్గంలో వేలాది మందికి సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక చేయూతను అందివ్వడం జరిగిందని ఆపదలో ఉన్న ప్రతి ఒకరిని ఆదుకునేందుకు సీఎం చంద్రబాబు ఎప్పుడు ముందుంటారని ఆర్టీసీ వైస్ ఛైర్మన్ మునిరత్నం తెలిపారు. టీటీడీ బోర్డు సభ్యుడు శాంతారామ్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ మునిరాజు, కడ అడ్వైజర్ కమిటీ సభ్యులు రాజ్‌కుమార్, రామచంద్ర, వెంకటేష్, మున్సిపల్ అధ్యక్షుడు కాణిపాకం వెంకటేష్, మాజీ ఏఎంసి ఛైర్మన్ సత్యేంద్ర శేఖర్, మండల అధ్యక్షులు రాజగోపాల్, కౌన్సిలర్లు జిమ్ దాము, సోమశేఖర్, అప్పు పాల్గొన్నారు.

ఎంఎల్‌హెచ్‌పి, ఏఎన్ఎంలకు శిక్షణ

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డిటి సుధారాణి ఆదేశాల మేరకు ఎన్‌సిడి నోడల్ అధికారి డాక్టర్ గిరి ఆధ్వర్యంలో శుక్రవారం చిత్తూరు వైద్య ఆరోగ్యశాఖ సమావేశ మందిరంలో ఎంఎల్‌హెచ్ పిలకు, ఏఎన్ఎంలకు 24న మొదటి బ్యాచ్‌కు 25 తేదీన బ్యాచ్‌కు ఎన్‌సిడి 4.0పై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. డిఎంహెచ్‌ఓ మాట్లాడుతూ ఇదివరకు ఎన్సిడి 3.0 సర్వే జరిగిందని, ఎన్‌సిడి 4.0లో ప్రతి ఇంటిలో క్వాలిటీగా సర్వే నిర్వహించి కేన్సర్ లక్షణాలున్న వారిని గుర్తించి వెంటనే చికిత్స ప్రారంభిస్తారని తెలిపారు. కేన్సర్ లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీపంలోని ఆసుపత్రిలో చికిత్స చేయించుకునేలా క్షేత్రస్థాయి స్థాయి సిబ్బంది అవగాహన కల్పించాలన్నారు. అన్ని విషయాలపై ముఖ్యంగా ఓరల్, బ్రెస్ట్, సర్వైకల్ కేన్సర్‌పై డాక్టర్లకు పూర్తిస్థాయి శిక్షణ ఇచ్చారు. ఇక్కడ శిక్షణ పొందిన వారు క్షేత్రస్థాయి సిబ్బందికి, ఆశ కార్యకర్తలకు శిక్షణ ఇచ్చి ఎన్సిడి 4.0 కార్యక్రమాన్ని క్వాలిటీగా నిర్వహించాలని తెలిపారు. జిల్లా ఎన్సీడీ నోడల్ అధికారి డాక్టర్ గిరి, డాక్టర్ తేజ, డాక్టర్ శబరీష్, జిల్లా ఎపిడి మియాలజిస్ట్ శ్రీవాణి, ఎంఎల్‌హెచ్‌పిలు పాల్గొన్నారు.

రైతులు లాభాలు పొందాలి

రైతుల శ్రమను గుర్తించి డెయిరీ, పౌల్ట్రీ పరిశ్రమలు ధరలను నిర్ణయించాలి: కలెక్టర్



పశుసంవర్ధక శాఖ అధికారులతో సమావేశం నిర్వహిస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరు (యాదమరి): రైతుల శ్రమను గుర్తించి డెయిరీ, పౌల్ట్రీ పరిశ్రమలు ధరలను అందించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా సచివాలయం సమావేశం మందిరంలో, జిల్లాలోని పౌల్ట్రీ రంగం రైతులతో, పౌల్ట్రీ రంగం కంపెనీ ప్రతినిధులతో జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ జెడి ఉమామహేశ్వరి, కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పౌల్ట్రీ రంగం రైతుల శ్రమను దృష్టిలో ఉంచుకుని ధరలను అందించాలన్నారు. పౌల్ట్రీ రంగం ద్వారా బాయిలర్ కోళ్ల ఇచ్చే దాణా, మందులు, ఇతర సౌకర్యాలు ఎలా అందుతున్నాయో పశుసంవర్ధక శాఖ అధికారులు ఆధ్వర్యంలో టీములుగా ఏర్పడి క్షేత్రస్థాయిలో పర్యటించి పౌల్ట్రీరంగం రైతులకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి వారిని ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి కృషి చేయాలని ఆదేశించారు. పాడి రైతులకు మేలు కలిగేలా ఇతర రాష్ట్రాల నుండి అమూల్, శ్రీజ, మదర్ డైయిరీ వంటి డైయిరీ పరిశ్రమలు జిల్లాలో ఏర్పాటు అయ్యాయని, వీటి ద్వారా పోటీ మరింత పెరిగిందన్నారు. కొద్దిపాటి ఉత్పత్తితో ప్రారంభించిన అమూల్ డైయిరీ నేడు 1.2 లక్షల లీటర్ల వరకు పాలను సేకరిస్తున్నదన్నారు. పాల సేకరణలో పోటీ పెరగడంతో రైతులకు ప్రోత్సాహక ధరలను అందిస్తున్నారన్నారు. స్థానికంగా ఉన్న డైయిరీలు కూడా పోటీలను తట్టుకుని నిలవాలంటే రైతులకు ప్రోత్సాహకంగా ధరలను అందించాలన్నారు. ధరల విషయంలో ప్రభుత్వం నేరుగా జోక్యం చేసుకోదని, మెరుగైన ధరలు చెల్లించే పరిశ్రమలకు ప్రభుత్వపరంగా అన్ని రకాలుగా సహకారం అందిస్తామన్నారు. గతంలో మామిడి రైతులకు అండగా నిలిచిన మామిడిగుజ్జు పరిశ్రమలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందన్నారు. గత 6 నుండి 7 నెలల కాలంగా మామిడి గుజ్జు పరిశ్రమల వ్యవహార శైలిని పరిశీలిచామన్నారు. పశుసంవర్ధకశాఖ అధికారులు మార్కెట్ ధరలను, పరిశ్రమలు రైతులకు అందిస్తున్న ధరల వ్యత్యాసన్ని నిశితంగా గమనించాలన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలపై ఆధారపడిన పరిశ్రమలు, పౌల్ట్రీ రైతులకు అండగా నిలిస్తే త్వరగా వృద్ధిలోకి వస్తుందని తెలిపారు. పశుసంవర్ధక శాఖ అధికారులు డాక్టర్ ఎండి అబ్దుల్ ఆసిఫ్, డాక్టర్ విజయ మోహన్, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ ఆసిఫ్, జిల్లాలోని పౌల్ట్రీ హచ్చరీస్ ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

విధులను సక్రమంగా నిర్వర్తించాలి: ఎస్పీ



జిల్లా పోలీస్ కార్యాలయాన్ని తనిఖీ చేస్తున్న ఎస్పీ


ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జిల్లా పోలీసు కార్యాలయాన్ని శుక్రవారం జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ డీపీవో సిబ్బంది విధులను సక్రమంగా, సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు. జిల్లా పోలీసు కార్యాయలంలో పరిపాలన విభాగంలోని ఏ,బీ,పీ సెక్షన్లు, డిపిఓ స్టోర్, మెసేజ్ సిస్టిమ్ రూమ్, సర్వీస్ బుక్ రూమ్, రికార్డ్ రూమ్, కోర్ట్ మానిటరింగ్ వింగ్, సైబర్ సెల్, ఐటి కోర్ టీం, సెబ్ ఆఫీస్‌లను పరిశీలించారు. ఒక్కోక్క విభాగం పనితీరును సంబంధిత అధికారులను అడిగి తెలుసుకుని రికార్డ్స్‌ను తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేసారు. ఆయా విభాగాలలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది, మిని స్టీరియల్ స్టాఫ్ విధుల గురించి ఎస్పీ ఆరా తీశారు. ఆయా సెక్షన్ల సిబ్బంది పనితీరును సూపరింటెండెంట్లు తరచుగా తనిఖీ చెయ్యాలని, అన్ని ఫైల్స్ పెండింగ్ లేకుండా సకాలంలో పూర్తి చెయ్యాలని, రికార్డ్స్‌ను క్రమపద్ధతిలో ఉంచుకోవాలని ఆదేశించారు. విధుల పట్ల అలసత్వం వహించినా, ఫైల్స్ త్వరగా పరిష్కరించకుండా పెండింగ్లో ఉంచినా శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా ఎస్పీతో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ ఇంచార్జ్ అడ్మిన్ ఎస్ఆర్.రాజశేఖర్ రాజు, కార్యాలయ ఏఓ నాగభూషనమ్మ పాల్గొన్నారు.

వర్షాలకు ఉరుస్తున్న ప్రభుత్వ కార్యాలయాలు


విధులు నిర్వర్తించలేక ఇబ్బందులు పడుతున్న సిబ్బంది

ప్రజాశక్తి -సోమల : మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల పైకప్పులు ఇటీవల కురుస్తున్న వర్షాలకు వర్షపు నీరు ఉరుస్తూ ఉండటం వలన కార్యాలయ సిబ్బంది విధులు నిర్వర్తించలేకపోతున్నారు. అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలోని విద్యార్థులు సిబ్బంది ఇబ్బందుల నడుమ తరగతి గదులను కొనసాగిస్తున్నారు. మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్ 1998లో నిర్మించిన కార్యాలయం చిన్నపాటి వర్షానికి కూడా ఉరుస్తూ ఉండడంతో సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిత్యం విద్యుత్ సరఫరాను పరిశీలిస్తూ కార్యాలయంలోనే ఉండాల్సిన పరిస్థితి. రాత్రివేళల్లో వర్షం వస్తే కార్యాలయంలో ఉండలేక భయభ్రాంతులకు గురవుతున్నట్టు సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అలాగే మండల విద్యావనరుల కేంద్రంలో కూడా వర్షానికి గోడలు చెమ్మెకి పై నుంచి నీళ్లు పడుతున్న కారణంగా విధులు నిర్వర్తించడం ఇబ్బందిగా మారిందని, రెండు నెలల క్రితం నూతన మండల విద్యావనరుల కేంద్రం నిర్మించేందుకు ప్రతిపాదనలను ఎస్ఎస్ఏ విభాగంలో, చిత్తూరులోని ఏపీసీకి తెలియజేయడం జరిగిందని, నిధులు మంజూరు అయితే నూతన భవన నిర్మాణం చేపట్టి పనులు పూర్తి అయితే ఇబ్బందులు తప్పుతాయని ఎంఈవోలు అంటున్నారు. రెడ్డివారిపల్లి పాఠశాలలో ఓ గది, ఇరికిపెంటలోని పాఠశాల తరగతి గది వర్షానికి ఉరుస్తూ ఉన్నాయని నూతన భవనాలు అవసరమని ఉపాధ్యాయులు తెలిపారు. అలాగే వడ్డిపల్లి అంగన్వాడీ కేంద్రం 2010 సంవత్సరంలో నిర్మించి ప్రారంభించారు. ప్రస్తుతం వర్షం వస్తే అంగన్వాడీ కేంద్రం మొత్తం తడిసి ముద్దవుతోంది. ఏ సమయంలోనైనా పై నుండి సిమెంటు పెచ్చులు ఊడి చిన్నారులపై పడతాయోనని భయంతో తల్లిదండ్రులు చిన్నారులను పాఠశాలకు పంపడం లేదు. నూతన భవనం నిర్మించాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు. శ్రీ శక్తి భవనం, ఉపాధి హామీ భవనంలో వానలకు పైకప్పుల నుంచి నీళ్ల కారుతుండటంతో గోనె సంచులు, ప్లాస్టిక్ పట్టలు నేలపై పరిచి సిబ్బంది తిరుగుతూ విధులు నిర్వహిస్తున్నారు. ప్రజాప్రతినిధులు అధికారులు ఉరుస్తున్న కార్యాలయాలను పరిశీలించి నూతన భవనాల మంజూరు, నిధుల మంజూరు కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ప్రజలు కోరుతున్నారు.



ఇరికిపెంట అంగన్వాడీ కేంద్రంలో పై పెచ్చులు ఊడిపోయి ఉన్న దృశ్యం



వెలుగు కార్యాలయంలో గోడల పరిస్థితి

మానసిక రుగ్మతలను పారద్రోలుదాం..

పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్



పోస్టర్లును ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జిల్లా సచివాలయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో శుక్రవారం కలెక్టర్ సుమిత్ కుమార్ మానబంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రవ్యాప్తంగా మానసిక రుగ్మతలతో బాధపడుతూ తిరుగుతున్న వ్యక్తుల రక్షణ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈకార్యక్రమం అక్టోబర్ 23 నుండి నవంబర్ 18, 2025 వరకు కొనసాగుతుందన్నారు. ఏపీ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో, మున్సిపల్, వైద్య, పోలీసు, జిల్లా పరిపాలన, సివిల్ సొసైటీ సంస్థల మద్దతుతో నిర్వహించబడుతోందని తెలిపారు.

ప్రజాశక్తి వార్తకు స్పందన

రోడ్డుపై వర్షపు నీరు తొలగింపు



పైపుల ద్వారా కాలువలోకి నీటిని తరలిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి -గంగాధర నెల్లూరు: మండలంలోని ఆవలకొండ కండ్రిగ దళితవాడ చర్చి వద్ద వర్షం పడితే రోడ్డుపై నీళ్లు నిలవడం, ప్రజలు ఇబ్బందులపై ప్రజాశక్తిలో శుక్రవారం ప్రచురితమైన వార్తకు అధికారుల నుంచి స్పందన లభించింది. శుక్రవారంగంగాధర నెల్లూరు ఎంపీడీవో మనోహర్ గౌడ్ ఆదేశాలతో పంచాయతీ సెక్రటరీ శిరీష, స్థానిక టిడిపి నేతలు ఆవల కొండ కండ్రిగ దళితవాడ చర్చి వద్ద నీటిని కొత్త పైపులు వేసి కాలువలోకి ఆ నీరు పోయే మార్గాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ నియాజ్ అలీ, బూత్ కన్వీనర్ కండ్రిగ శంకర్, మహిళా పోలీస్ జయశ్రీ, గ్రామస్తులు పాల్గొన్నారు.

కట్టమంచి వద్ద రోడ్డుపై కూలిన వృక్షం

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: చిత్తూరు నగర పాలక సంస్థ పరిధిలో తిరుపతి రహదారిలో కట్టమంచి వద్ద గురువారం అర్ధరాత్రి రెండు గంటల ప్రాంతంలో భారీ వృక్షం రోడ్డుకు అడ్డంగా కూలిపోయింది. విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ నగరపాలక సంస్థ, పోలీసు, ఫైర్ శాఖలను అప్రమత్తం చేశారు. నగరపాలక సంస్థ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీం సభ్యులు, ఫైర్, పోలీస్ సిబ్బంది వేగంగా స్పందించి గంటన్నరలో వృక్షాన్ని కత్తిరించి, తొలగించారు. ట్రాఫిక్ పునరుద్ధరించారు. పనులను ఎంహెచ్వో డాక్టర్ లోకేష్, సీఐ నిత్యబాబు, ఎమ్మెల్యే పీఏ కుమార స్వామి యాదవ పర్యవేక్షించారు.

ముంపు ప్రాంతాల్లో పర్యటించిన కమిషనర్

ప్రజాశక్తి- పలమనేరు: పలమనేరు మున్సిపాలిటీ పరిధిలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు దృష్ట్యా పలమనేరు మునిసిపల్ కమీషనర్ ఎన్వీ.రమణా రెడ్డి వర్షాభావ ప్రభావిత ప్రాంతాలు, లోతట్టు, ముంపు ప్రాంతాల్లో శుక్రవారం పర్యటించి పరిస్థితులపు పరిశీలించారు. ఎమ్మెల్యే అమరనాథరెడ్డి ఆదేశాల మేరకు గంటావూరు, ఇందిరమ్మ కాలనీలో పాడైపోయిన రోడ్లను పరిశీలించి తక్షణ చర్యలలో భాగంగా జెసిబి ద్వారా గుంతలను పూడ్చి రాకపోకలు ఇబ్బంది లేకుండా చేశారు. స్థానిక లక్ష్మీనగర్ కాలనీ, గంటావూరు, దండపల్లి రోడ్డు ప్రాంతాలలో మరమ్మతులకు గురైన రోడ్లను, కాలువను పరిశీలించారు. తాత్కాలిక చర్యలలో భాగంగా జెసిబితో చదును చేసి కచ్చ రోడ్డును ఏర్పాటు చేశారు. వర్షాల దృష్ట్యా ప్రజలు తాగునీటిని కాచి వడబోసి తాగాలనీ, సీజనల్ వ్యాధుల భారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కమిషనర్ వెంట డిప్యూటి ఈఈ సురేష్ బాబు, అసిస్టెంట్ ఇంజనీర్ స్నేహప్రియ, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.



ముంపు ప్రాంతాలను పరిశీలిస్తున్న కమిషనర్ రమణా రెడ్డి

బీసీ హాస్టల్‌ను తనిఖీ చేసిన ఎంపీడీవో



ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: మండల కేంద్రంలోని బీసీ బాలుర హాస్టల్‌లో ఎంపీడీవో చంద్రశేఖర్ రెడ్డి శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్వచ్ఛ భారత్ మిషన్ కింద మంజూరైన టాయిలెట్ రూములను పరిశీలించారు. వాటి చుట్టుపక్కల వర్షపు నీరు నిలిచి చెరువులా ఉండటంపై మండిపడ్డారు. వెంటనే సంబంధిత కాంట్రాక్టర్‌ను పిలిపించి మరుగుదొడ్ల ఎత్తు మరో రెండు అడుగులు పెంచాలని, నీరు నిల్వ చేరకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యంపై స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకుండా ఎక్కడపడితే అక్కడ నిర్మాణాలు జరుగుతున్నాయని వారు ఆరోపించారు. వర్షాల కారణంగా పాత హాస్టల్ భవనం తడిసి చిత్తడిగా మారడంతో విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు. ఎప్పుడెప్పుడు ఈ భవనం కూలుతుందోనని భయం వేస్తోందని విద్యార్థులు, సిబ్బంది ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లారు. ఆయన విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఉపాధి కూలీలకు ఈ కేవైసీ తప్పనిసరి



ప్రజాశక్తి- శాంతిపురం: మండలంలో పనిచేస్తున్న ఉపాధిహామీ కూలీలు తప్పనిసరిగా ఈకేవైసీ చేసుకోవాలని ఎంపీడీవో ఏపీఆర్.కుమార్ తెలిపారు. మండలంలోని కడపల్లె గ్రామపంచాయతీ పరిధిలోని బి.యం.గొల్లపల్లె గ్రామంలో జరుగుచున్న ఈకేవైసీ చేస్తున్న పనితీరును ఎంపీడీవో పరిశీలించారు. ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టంలో పనిచేసేందుకు కూలీలు తప్పనిసరిగా ఈకేవైసీ చేసుకోవాలని, ఈకేవైసీ చేయకపోతే ఎటువంటి లబ్ది చేకూరదని తెలిపారు. మండలంలో 19,401 జాబ్ కార్డుదారులకు గాను ఇప్పటి వరకు 14, 208 జాబ్ కార్డుదారులకు ఈకేవైసీ చేశామని, మిగిలిన వారికి వెంటనే ఈ కేవైసీ చేయాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట సిబ్బంది శంకరప్ప, బాలకృష్ణలు పాల్గొన్నారు.

టెక్నాలజీతోనే యువత భవిష్యత్

మాజీ ఎమ్మెల్సి గౌనివారి శ్రీనివాసులు

ప్రజాశక్తి- రామకుప్పం: రాష్ట్రానికి గూగుల్ టెక్నాలజీ రావడంతో యువతకు మంచి భవిష్యత్తు ఉందని శుక్రవారం మాజీ ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్రఅధికార ప్రతినిధి గౌనివారి శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ కృషితో విశాఖకు గూగుల్ వస్తే వైసిపి వారు క్రెడిట్ కొట్టేసేందుకు కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. డేటాసెంటర్ నిర్మాణానికి 130 ఎకరాలు కేటాయించడంతోపాటు అనేక రాయితీలు కూడా టిడిపి ప్రభుత్వం ఇచ్చిందన్నారు. 2019లో సీఎం చంద్రబాబు సంస్థకు అప్పట్లో శంకుస్థాపన చేశారన్నారు. నేడు రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామిక విధానాలు, అపారమైన వసతులకు ఆకర్షితులై మంత్రి లోకేష్ కృషి ఫలితంగా విశాఖలో డేటా సెంటర్ ఏర్పాటుకు గూగుల్ క్లౌడ్ ముందుకొస్తే దీనిని కూడా అడ్డుకునేందుకు అనేక కుట్రలు చేస్తున్నారన్నారు. కుట్రలు ఫలించకపోవడంతో క్రెడిట్‌ను కొట్టేందుకు జగన్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని, రాష్ట్రానికి ఐటీ సంస్థలు రావడానికి సీఎం చంద్రబాబు, నారా లోకేష్ అహర్నిశల కృషి చేస్తున్నారన్నారు.

టెట్ పరీక్ష నిర్వహణపై

ప్రభుత్వం పునరాలోచించాలి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: రాష్ట్రంలో ప్రభుత్వ ఉపాధ్యాయులకు విద్యాశాఖ విడుదల చేసిన ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) నిర్వహణపై పునరాలోచించాలని వైయస్సార్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ట్రెజరర్ వీ.రెడ్డిశేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. ఇంత వరకు భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా టెట్ నోటిఫికేషన్ ఇవ్వలేదని అన్నారు. రాష్ట్ర విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయ సంఘాలతో కనీసం చర్చించకుండా నోటిఫికేషన్ విడుదల చేయడం సబబు కాదని, ఇది తొందరపాటు చర్యని ఆక్షేపించారు. ఉపాధ్యాయులను మానసికంగా ఇబ్బంది పెట్టడమే ఓటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నదని ఆరోపించారు. సుప్రీంకోర్టు తీర్పుపై విద్యాశాఖ మంత్రి స్పందించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవచూపి సుప్రీం కోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలని డిమాండ్ చేశారు. టెట్ నోటిఫికేషన్‌లో సవరణలు చేసి టెట్ అమలుకు మునుపు నియామకమైన సీనియర్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

కేజీబీవీ పాఠశాలలో ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి - రొంపిచర్ల: మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని డిప్యూటీ డైరెక్టర్ దేవరాజులు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులను పరిశీలించి విద్యార్థుల సామర్థ్యాన్ని అడిగి తెలుసుకున్నారు. విద్యా బోధన ఎలా ఉందని విద్యార్థులను అడిగి ఆరా తీశారు. ఈ సంవత్సరం 10వ తరగతి పబ్లిక్ పరీక్షలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులతో సూచించారు. విద్యార్థులు అందరూ బాగా చదువుకోవాలని, ఉన్నత స్థాయికి ఎదగాలని చెప్పారు.


విద్యార్థులకు ఉచిత కంటి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి- సోమల (సదుం): జాతీయ అందత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా డిస్టిక్ బ్లైండ్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం సదుం ఎంజెపి గురుకుల పాఠశాల, కళాశాలలో ఐదవ తరగతి నుండి ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులందరికీ ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా కళ్ళజోడు అందజేస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో ఆప్తాలమిక్ ఆఫీసర్ నరసింహులు, హెల్త్ సూపర్వైజర్ నీలకంఠ, గురుకుల పాఠశాల హెల్త్ టీచర్ అష్రఫ్ అలీఖాన్ వైద్యసిబ్బంది రషీద్, కళ్యాణి, సుబ్బలక్ష్మి, రమణమ్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంపద కేంద్రాల ద్వారా ఆదాయం

ప్రజాశక్తి- సోమల: చెత్త నుండి సంపద కేంద్రాల ద్వారా వర్మీ కంపోస్టు తయారుచేసి రైతులకు విక్రయించి పంచాయతీలు ఆదాయం పొందాలని జిల్లా స్వచ్ఛభారత్ వనరుల కేంద్రం రిసోర్స్ పర్సన్ హరి ప్రసాద్ రెడ్డి కోరారు. మండలంలోని మేజర్ పంచాయతీ కేంద్రమైన కందూరు గ్రామంలో చెత్త నుండి సంపద కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బందికి పారిశుధ్య కార్మికులకు పలు సలహాలు సూచనలు అందజేశారు. గ్రామాలలో చెత్త సేకరణ చేసేటప్పుడే తడి, పొడి చెత్త వేరు చేసి ప్లాస్టిక్, ఇనుము ఇతర పదార్థాలను విడివిడిగా సేకరించాలని వాటిని ఆయా తొట్టెలలో వేయాలని కోరారు. వాన పాములను పెంచి వర్మీ కంపోస్ట్ తయారుచేసి రైతులకు విక్రయించి పంచాయతీలు ఆదాయాలు సమకూర్చుకోవాలన్నారు. మండల డిప్యూటీ అభివృద్ధి అధికారి లక్ష్మీదేవి, పంచాయతీ కార్యదర్శి జయశంకర్, సచివాలయ సిబ్బంది పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.


ఆధార్ బయోమెట్రిక్ కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎంపీడీవో



ప్రజాశక్తి- సోమల: మండల కేంద్రమైన సోమల ప్రాథమిక పాఠశాలలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఆధార్ బయోమెట్రిక్ కేంద్రాన్ని ఎంపీడీవో జీవిఎస్‌వి.ప్రసాద్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మండలంలోని పలు పాఠశాలల్లో విద్యార్థుల ఆధార్ బయోమెట్రిక్ విధానాన్ని చేయించడానికి ప్రత్యేక ఆధార్ కేంద్రాలను పాఠశాలల్లో నిర్వహిస్తున్నామని మండలంలో పెద్దఉప్పరపల్లి, సోమల, కందూరు పంచాయతీలలో పాఠశాలల్లో ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేశామని ఈ ఆధార్ కేంద్రాలలో కేవలం విద్యార్థుల బయోమెట్రిక్ మాత్రం అప్డేట్ చేయడం జరుగుతుందన్నారు. మండలంలోని ఆవులపల్లి, సోమల, నెల్లిమంద, కందూరు శాశ్వత ఆధార్ కేంద్రాలలో మార్పులు చేర్పులు చేసుకోవచ్చు అని తెలిపారు. బయోమెట్రిక్ వేగవంతంగా పూర్తి చేయాలని అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు బయోమెట్రిక్ పూర్తయ్యే విధంగా సిబ్బంది విధులు నిర్వర్తించాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివరాజా, డిజిటల్ అసిస్టెంట్ మునిరత్నం, మహిళా పోలీసు బిందు మాధవి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

రొంపిచర్ల: రొంపిచర్ల ఆకాష్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో మ్యానరేటరీ బయోమెట్రిక్ ఆధార్ అప్డేషన్ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. 5 నుంచి 15 సంవత్సరాల లోపు విద్యార్థులు తప్పనిసరిగా ఆధార్ అప్డేట్ చేయించాలని ఎంఈఓ డి.శ్రీనివాసులు అన్నారు. ఈ అప్డేట్ చేయడం ద్వారా విద్యార్థులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు, పోటీపరీక్షలకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. సిఆర్ పి కిరణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

వెదురుకుప్పం: మండలంలోని శుక్రవారం పచ్చికాపల్లం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, జక్కిదొన సచివాలయాల పరిధిలో ఆధార్ క్యాంపులు నిర్వహించారు. ఆధార్ క్యాంపులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి పురుషోత్తం శుక్రవారం ప్రారంభించారు. ఆధార్ క్యాంప్‌లను వినియోగించుకుని ఆధార్ సేవలు పూర్తి చేసుకోవలసిందిగా కోరారు. ఎంఈఓ దామోదరం, ప్రధానోపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి వెంకటేసు, సంక్షేమ సహాయకుడు కార్తీక్, డిజిటల్ అసిస్టెంట్ అఖిల్, సిఆర్‌పి పాల్గొన్నారు.



బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి ఎంపీపీ స్కూల్, లక్కనపల్లి ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో నిర్వహిస్తున్న మాండేటరీ బయోమెట్రిక్ అప్డేషన్ కేంద్రాలను ఎంపీడీవో చంద్రశేఖర్ రెడ్డి తనిఖీ చేశారు. అలాగే నెల్లిపట్లలో జరుగుతున్న ఆధార్ అప్డేట్ కార్యక్రమాన్ని ఎంఈఓ వేణుగోపాల్‌రెడ్డి తనిఖీ చేశారు. ఎంపీడీవో మాట్లాడుతూ ఈనెల 24 నుంచి 28వ తేదీ వరకు జరిగే ఈ కార్యక్రమాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏవో ఆనందబాబు, సీఆర్పీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సప్లై ఛానల్‌కు గండి..



ప్రజాశక్తి- వెదురుకుప్పం: మండలంలోని కురుస్తున్న వానలకు బొమ్మయ్యపల్లి పంచాయతీ రెడ్డి చెరువు నుండి వచ్చే సప్లై ఛానల్ గండి పడింది. శుక్రవారం రైతుల పంట పొలాలు, మామిడి తోపుల్లోకి వరద నీరు ప్రవహించి ఇసుక మేటలు వేయడంతో పంట పొలాలు నాశనమయ్యాయి. వెంటనే శాశ్వత పరిష్కారం చూపాలని ఇరిగేషన్ అధికారులను రైతులు కోరుతున్నారు.

ద్రావిడలో ప్రత్యేక ఉపన్యాసం



తమిళ అభివృద్ధి శాఖ డైరెక్టర్ అరుల్‌తో ద్రావిడ సిబ్బంది

ప్రజాశక్తి- గుడిపల్లి: ద్రావిడ విశ్వవిద్యాలయంను తమిళ అభివృద్ధి శాఖ డైరెక్టర్ అరుల్ శుక్రవారం సందర్శించారు. ఈసందర్భంగా తమిళ శాఖలోని విద్యార్థులకు ప్రత్యేక ఉపన్యాసం ఇచ్చారు. ఉపన్యాసం ఇచ్చిన తర్వాత తమిళనాడు ప్రభుత్వం ఇచ్చే స్కాలర్‌షిప్స్ విద్యార్థులకు చేరుతున్నాయా లేదాని ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమం తర్వాత ఆయనను వైస్ ఛాన్సలర్ ఆచార్య ఎం.దొరస్వామి తన కార్యాలయంలో సత్కరించారు. తమిళ శాఖలో ఎంఏ మొదటి ర్యాంకు సాధించిన విజయలక్ష్మికి చెల్లప్ప ఐఏఎస్ ఇచ్చిన రూ.13 వేల చెక్కును డైరెక్టర్ తమిళ్ డెవలప్మెంట్ డాక్టర్ అరుళ్ విజయలక్ష్మికి అందజేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్టర్ ఆచార్య కిరణ్ కుమార్, డీన్ ఎకడమిక్ అఫైర్స్ ఆచార్య శ్యామల, తమిళ్ శాఖ ఆచార్యులు విష్ణు కుమార్, పద్మనాభం, గణేష్ మూర్తి మారియన్ పాల్గొన్నారు.

పోలియోపై అవగాహన

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: మండలంలోని తీర్థం గ్రామంలోని ఎంపీపీ ప్రాథమిక పాఠశాల, అంగనవాడీ కేంద్రంలో ప్రపంచ పోలియో దినోత్సవం సందర్భంగా శుక్రవారం విద్యార్థులకు పోలియోపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డిప్యూటీ హెచ్ఈఓ కాంతమ్మ మాట్లాడుతూ అప్పుడే పుట్టిన శిశువు నుండి ఐదు సంవత్సరాల వయస్సు వరకు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలన్నారు. పోలియో రహిత సమాజం కోసం అందరూ సహకరించాలన్నారు. వర్షాల ప్రభావంతో జ్వరాలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే హ్యాండ్ వాష్ వినియోగం, వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిశుభ్రత గురించి వివరించారు. ఎంహెచ్‌పిలు సాయి దివ్య, నవీన్, ఉపాధ్యాయులు, అంగనవాడీలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు

పారిశుధ్యంపై స్పెషల్ డ్రైవ్

ప్రజాశక్తి-కుప్పం: కుప్పం మున్సిపాలిటీ పరిధిలో పారిశుధ్యంపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు తెలిపారు. ఇటీవల కురుస్తున్న వర్షాల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా డ్రైనేజీ కాలువలను శుభ్రం చేయడంతో పాటు మలాథిన్ స్ప్రే, బ్లీచింగ్ పౌడర్ వేస్తున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వాటిలోని ప్రధాన కాలువలను సైతం పూర్తిస్థాయిలో శుభ్రం చేయడం జరుగుతుందని, దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలో ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తూ తమ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని అదేవిధంగా చెత్తను చెత్త సేకరణ వాహనాలకే అప్పగించాలన్నారు.

ఉచిత వైద్య పరీక్షలు

ప్రజాశక్తి- యాదమరి: మండలంలోని జోడి చింతల సుచి కార్యాలయంలో సీఎంసీ చిత్తూరు క్యాంపస్ వైద్య బృందం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. సుచి స్వచ్ఛంద సంస్థ అధినేతలు పాల్ విజయ్ కుమార్, గ్లోరీ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం చిత్తూరు సిఎంసి హాస్పిటల్ వైద్య సిబ్బంది జనరల్ ఉచిత చికిత్స శిబిరం జరిగింది. ఈ వైద్య శిబిరంకు 75 మంది హాజరు కాగా వారికి ఉచిత చికిత్సలు చేశారు. అలాగే 20 మందిని సిఎంసి ఆసుపత్రికి రెఫరల్ చేయడం జరిగింది. మందులు మాత్రలు రాయితీ ద్వారా అందించడం జరిగింది. సిఎంసి ఆసుపత్రి సిబ్బంది డాక్టర్ చరిల్ లిడియా జాన్, నర్సులు హెలెన్ మెటల్డ, హర్ష, వర్గీస్, అలీన, మనోజ్, సర్లిసిపోర సుచి సిబ్బంది పాల్గొన్నారు.

పరిశుభ్రమైన సమాజాన్ని ఏర్పాటు చేసుకోవాలి

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: పరిశుభ్రమైన సమాజాన్ని ఏర్పాటు చేసుకోవాలని ఐసిటిఎస్ కౌన్సిలర్ బాబు అన్నారు. శుక్రవారం మండలంలోని తగువారిపల్లి అంగన్వాడీ కేంద్రంలో హెచ్ఐవి, టీబీ, సీజనల్ వ్యాధుల పట్ల కోర్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఆయన మాట్లాడుతూ ఐసిటిఎస్ కేంద్రంలో హెచ్ఐవి, టీబీ వ్యాధులకు పరీక్షలు చేసి తగిన మందులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ వ్యాధులు ఒకరి నుండి ఒకరికి వ్యాప్తి చెందుతాయని వ్యాధులు ప్రబలకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి వ్యక్తిపై ఉంటుందన్నారు. కార్యక్రమంలో టీబీ శాఖ సూపర్వైజర్ శివకుమార్, అంగన్వాడీ కార్యకర్త సూర్య కుమారి, కోర్ స్వచ్ఛంద సేవా సంస్థ సిబ్బంది లక్ష్మి, కల్పన పాల్గొన్నారు.

వైసిపి ప్రజా ఉద్యమం పోస్టర్ల ఆవిష్కరణ



ప్రజాశక్తి- కుప్పం: మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడాన్ని వ్యతిరేకిస్తూ వైసీపీ ఆధ్వర్యంలో చేపట్టనున్న ప్రజాఉద్యమం పోస్టర్లను చిత్తూరు ఎమ్మెల్సీ భరత్ శుక్రవారం కుప్పంలో ఆవిష్కరించారు. రాష్ట్రంలోని మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం చేసేందుకు కూటమి ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఇలా చేస్తే నిరుపేద మధ్యతరగతి విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేయడమేనని ఎమ్మెల్సీ భరత్ మండిపడ్డారు. వైసిపి హయాంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలను తీసుకువస్తే కూటమి ప్రభుత్వం ఉన్న కళాశాలలను పి4 పద్ధతిలో ప్రైవేట్ పరం చేసేందుకు జరుగుతున్న కుట్రను ప్రతి ఒక్కరు అడ్డుకోవాలని అన్నారు. మెడికల్ కళాశాలలను ప్రైవేటు పరం చేయడానికి వైసిపి వ్యతిరేకిస్తూ ప్రజాఉద్యమం చేపడుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ టౌన్‌బ్యాంక్ అధ్యక్షుడు భాగ్యరాజ్, కౌన్సిలర్లు మునిరాజ్ మోహన్ మోహన్ రామ్,మణి, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

చిత్తూరు (యాదమరి): స్థానిక తలుపులపల్లి బాబురెడ్డి కార్యాలయంలో ఈనెల 28న పూతలపట్టు మండల కేంద్రంలో నిర్వహించే ర్యాలీకి సంబంధించిన పోస్టర్‌ను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ సునీల్ కుమార్, నాయకులు ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ మెడికల్ కాలేజీలపై కూటమి ప్రభుత్వ పిపిపి విధానాన్ని బిజెపి, జనసేన పార్టీ నాయకులే వ్యతిరేకిస్తున్నాయని అన్నారు. దీనిపై ప్రజలకు అవగాహన కల్పించేలా ఈనెల 28న పూతలపట్టులో ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర పాల ఏకరి విభాగం అధ్యక్షులు ఎంబి.కుమార్ రాజా, సీనియర్ నాయకులు టి.బాబురెడ్డి, పి. రామచంద్రారెడ్డి, వైస్ ఎంపిపి శిరీష్‌రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, కిషోర్ కుమార్ రెడ్డి, సుగుణ శేఖర్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, దత్తాత్రేయ రెడ్డి పాల్గొన్నారు.

మంత్రి నాదెండ్ల మనోహర్‌కు ఘన స్వాగతం

ప్రజాశక్తి - చిత్తూరుఅర్బన్: జిల్లాలో రెండు రోజుల పర్యటన నిమిత్తం శుక్రవారం రేణిగుంట విమానాశ్రయానికి విచ్చేసిన రాష్ట్ర పౌర సరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌కు జిల్లా జనసేన నాయకులు నుండి ఘన స్వాగతం లభించింది. జనసేన జిల్లా నాయకులు శశికాంత్ నాదెండ్ల మనోహర్‌కు స్వాగతం పలుకుతూ పుష్ప గుచ్ఛాన్ని అందించారు. ఉమ్మడి జిల్లాలో జనసేన పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయనున్నట్లు నాదెండ్ల తెలిపారు.

మంత్రిని కలిసిన జనసేన నాయకులు



చౌడేపల్లి: మూడు రోజుల పర్యటన నిమిత్తం తిరుపతికి వచ్చిన రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌ను తిరుపతి పద్మావతి గెస్ట్ హౌస్‌లో పుంగనూరు జనసేన పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ పుంగనూరు నియోజకవర్గంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతానని, పార్టీ బలోపేతానికి గ్రామస్థాయి నుంచి కృషి చేయాలని నాయకులకు సూచించారు. కార్యక్రమంలో నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు కోలా సోమశేఖర్, పుంగనూరు ఇంచార్జ్ సి.చిన్న రాయల్, పిఎస్సి ఛైర్మన్ రమణ రాయల్, టౌన్ అధ్యక్షులు నరేష్ రాయల్, ఎన్ఆర్ఐ వింగ్ కుమార్ రాయల్, రూరల్ ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్యం, సోమల, చౌడేపల్లి, పులిచెర్ల మండలాల అధ్యక్షులు భూషణ్ రాయల్, గండోడి చరణ్ రాయల్, దీప మోహన్, మునికృష్ణ, కదిరిప్ప పాల్గొన్నారు.

యాదమరి: రాష్ట్ర సివిల్ సప్లైస్ శాఖామంత్రి నాదెండ్ల మనోహర్ తిరుపతి పర్యటనకి విచ్చేసిన సందర్భంగా ఆయనను తిరుపతిలోని పద్మావతి గెస్ట్ హౌస్‌లో జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మైఫోర్స్ మహేష్ శుక్రారం మర్యాదపూర్వకంగా కలిసి దుస్సాలువాతో ఘనంగా సన్మానించారు.

వాస్తవాలను వక్రీకరిస్తున్న జగన్: ఎమ్మెల్యే



ప్రజాశక్తి- పలమనేరు: ఎవరో ఎక్కడో తప్పు చేస్తే దాన్ని ప్రభుత్వానికి పార్టీకి అంటగట్టేలా వైసిపి తప్పుడు ప్రచారం చేస్తోందని, వాస్తవాలను వక్రీకరించి మద్యం కుంభకోణంలో జగన్‌రెడ్డి తమ కొండంత దోపిడీని కప్పిపెట్టుకునే నాటకం ఆడుతున్నారని పలమనేరు శాసనసభ్యులు అమరనాథరెడ్డి పేర్కొన్నారు. మద్యం కుంభకోణం అంశంపై స్పందిస్తూ ఆయన శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. తమ అవినీతి, అక్రమాలను ఎదుటి వారిపై నెట్టడంలో జగన్ అండ్ కో పీహెచ్‌డీ చేశారన్నారు. ములకలచెరువు, ఇబ్రహీంపట్నం నకిలీ మద్యం అంశమని కోటకు ప్రభుత్వం ప్రతిష్టను దెబ్బతీయాలని ఉద్దేశంతోనే కుట్రపూరితంగా కల్తీ మద్యం ఫార్ములాను తాడేపల్లి ప్యాలెస్‌లో తయారు చేశారని తెలిపారు. జనార్ధన్ రావు, జోగి రమేష్ చిన్ననాటి స్నేహితులు కావడంతో నకిలీ మద్యానికి పక్కా ప్రణాళిక రచించారని దీంతోనే జోగి రమేష్ అనుచరుడు సురేష్ ములకలచెరువు కల్తీ మద్యం తయారీ కేంద్రం ఆచూకీ ఎక్సైజ్ అధికారులకు ఫోన్ చేసి చెప్పి వారి కుట్రను కూటమి ప్రభుత్వానికి ఆపాదించేందుకు ప్రయత్నించారన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పోలీసులు తయారీ కేంద్రాలపై దాడులు నిర్వహించి బాధ్యులపై చర్యలు తీసుకున్నారని ఇప్పటికే పలువురిని అరెస్టు చేయడంతో పాటు చట్టవిరుద్ధ చర్యలపై ప్రభుత్వం కఠిన వైఖరిని అవలంబిస్తున్నదన్నారు. దీనికి తోడు కల్తీ మద్యం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న జయ చంద్రారెడ్డి, కట్టా సురేంద్ర నాయుడులను వెంటనే పార్టీ నుంచి సస్పెండ్ చేసి తగిన విచారణ చేపట్టాలని ఆదేశించడం జరిగిందని ఇది తమ ప్రభుత్వ, పార్టీ నిబద్ధతకు నిదర్శనమని ఆయన స్పష్టం చేశారు.

గంగమ్మ గుడి పాలకవర్గం ప్రమాణ స్వీకారం



ప్రజాశక్తి- పలమనేరు: పలమనేరు శ్రీతిరుపతి గంగమ్మ ఆలయ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పలమనేరు ఎమ్మెల్యే అమరనాథరెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే సమక్షంలో పాలకవర్గ ఛైర్మన్, సభ్యులచే ఈవో కమలాకర్ అధికారికంగా ప్రమాణస్వీకారం చేయించారు. ఆలయ కమిటీ ఛైర్మన్‌గా శ్రీధర్ నాయుడు, వైస్ ఛైర్మన్ శ్యామల (చిన్నీ), డైరెక్టర్లుగా విజయశేఖర్ నాయకర్, ఐశ్వర్య, లోకేష్, రోహిణి, మురళీ, నాగరాణి, ఆదెప్ప, ఈశ్వర్ ప్రసాద్, పసుపులేటి రాజేష్, ఆనంద తీర్ధ రావు ప్రమాణ స్వీకారం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఆలయ అభివృద్ధికి కృషి చేయడంతో అమ్మవారి వైభవాన్ని మరింత పెంచేలా పనిచేయాలన్నారు. అనంతరం ఎమ్మెల్యేతో పాటు పాలకవర్గానికి ఘనంగా సన్మాన కార్యక్రమం, ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్వీ.రమణారెడ్డి, ఏఎంసి ఛైర్మన్ రాజన్న, కూటమి నాయకులు ఆర్వీ బాలాజీ, కుట్టీ, గిరిబాబు, సుబ్రహ్మణ్యం గౌడ్, కిరణ్, పసుపులేటి దిలీప్‌కుమార్, అరుణ్, హరీష్, నాగరాజు పాల్గొన్నారు.

'బాస్' భవన్ ప్రారంభం



ప్రజాశక్తి- పలమనేరు: పలమనేరు బలిజ అభ్యుదయ సేవా సంఘం (బాస్) కార్యాలయ భవనాన్ని పలమనేరు ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. బాస్ సభ్యుల ఆధ్వర్యంలో స్థానిక గంగమ్మ గుడి షాపింగ్ కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన ఈ కార్యాలయాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. నాయకులు సుధాకర్, రూపేష్, కిరణ్, అరుణ్, జనార్ధన్, నరసింహులు, పిజెసి బాబు, డిష్ రమేష్, కోటేశ్వర్ పాల్గొన్నారు.

క్రైం న్యూస్

బైక్‌ను ఢీకొన్న కారు

వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి - రొంపిచర్ల: ద్విచక్ర వాహనాన్ని గుర్తుతెలియని కారు ఢీకొన్న ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలైన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన మేరకు తిరుపతి – మదనపల్లి జాతీయ రహదారిలోని రొంపిచర్ల మండలం బండ కిందపల్లె గ్రామం మట్లోళ్ళపల్లి వద్ద శుక్రవారం ఉదయం పీలేరు మండలం వెంకటాద్రి ఇండ్లకు చెందిన సూర్య (35) ద్విచక్ర వాహనంలో పీలేరు నుంచి తిరుపతికి వెళుతుండగా వెనక నుండి వేగంగా వెళుతున్న గుర్తుతెలియని కారు ఢీకొనడంతో సూర్యకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108కు సమాచారం ఇవ్వడంతో చికిత్స నిమిత్తం పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రొంపిచర్ల ఎస్సై బి.సుబ్బారెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రెండు లారీలు ఢీ

డ్రైవర్ కు తీవ్ర గాయాలు



ప్రజాశక్తి - రొంపిచర్ల: పులిచెర్ల మండలం కల్లూరు సమీపంలో రోడ్డుపై నిలబెట్టిన టమోటా లోడ్ లారీని తమిళనాడుకు చర్మాల లోడుతో వెళుతున్న లారీ శుక్రవారం వెనకవైపు నుంచి ఢీకొంది. ఈ ప్రమాదంలో పూతలపట్టు మండలం బండపల్లి గ్రామానికి చెందిన డ్రైవర్ రంజిత్ కుమార్‌కు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన డ్రైవర్‌ను పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. కల్లూరు ఎస్సై యు.వెంకటేశ్వర్లు ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కాణిపాకం ఆస్తులను కాపాడండి..

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: కాణిపాకం వరసిద్ధి వినాయకస్వామి దేవస్థానంలో అవినీతి, అవకతవకలు జరుగుతున్నాయని, కాణిపాకం పంచాయతీకి సంబంధించిన ఆస్తుల విషయంలోనూ, టోల్‌గేట్, శ్మశానం విషయంలోనూ అవకతవకలు జరుగుతున్నాయని గ్రామ పంచాయతీ మాజీ సర్పంచి గోపినాథ్ ఆరోపించారు. శుక్రవారం మీడియా ద్వారా సంబంధిత అధికారులకు, ప్రభుత్వానికి రాతపూర్వకంగా ఆయన లేఖ ద్వారా కాణిపాకంలో జరుగుతున్న అవినీతిపై చర్యలు తీసుకోవాలని కోరారు. అవినీతి జరుగుతున్నా సంబంధిత అధికారులు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా పేరుగాంచిన కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానంలో జరుగుతున్న సంఘటనలపైన దేవస్థానం ఈవో, తహశీల్దార్ ఎందుకు పట్టించుకోవడం లేదని, గత 10 సంవత్సరాలుగా కాణిపాకం దేవస్థానంలో అవినీతి, అవకతవకలు జరుగుతున్నదని, గ్రామ పంచాయతీకి సంబంధించిన సుమారు 18 ఎకరాల భూమి అన్యాక్రాంతం అవుతున్నాయని, టోల్‌గేట్ విషయంలో న్యాయస్థానం గ్రామ పంచాయతీకి అనుకూలంగా తీర్పు చెప్పినప్పటికీ కోర్టు తీర్పును ఎందుకు అమలు చేయడం లేదో తెలపాలన్నారు.

ప్రజారోగ్య పరిరక్షణకు కృషి

ప్రజాశక్తి- రామకుప్పం: పేదప్రజల ఆరోగ్య పరిరక్షణకి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో 47 రకాల ఉచిత రక్త పరీక్షలు చేపట్టినట్లు టిడిపి మాజీ మండలాధ్యక్షుడు ఆనంద రెడ్డి, రెస్కో వైస్‌చైర్మన్ విశ్వనాథ్ పేర్కొన్నారు. మండలంలోని పల్లికుప్పం గ్రామంలో శుక్రవారం రక్త పరీక్షల శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మధుమేహం, లివర్ ప్రొఫైల్స్, కిడ్నీ, కొలెస్ట్రాల్, సిబిసి తదితరవాటికి రక్త పరీక్షలు సేకరించారు. అలాగే మండలంలోని విజలాపురం ప్రభుత్వ ఆసుపత్రివారి ఆధ్వర్యంలో బల్ల గ్రామపంచాయతీలో 30 మందికి రక్త పరీక్షలు చేశారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. డెంగీ, మలేరియా, చికెన్ గున్యా వ్యాధులు ప్రబలకుండా దోమల నివారణకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో రెస్కో డైరెక్టర్ సతీష్, చంద్రారెడ్డి, అప్పాల, సుబ్రీ, మురళి, కృష్ణ, ప్రసాద్, సురేష్, లోకేష్, వైద్య సిబ్బంది బాలు, రాధా, శ్రావణి, సంధ్య పాల్గొన్నారు.

రోడ్డుకు మరమ్మతులు

ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం: మండలంలోని కొత్తపల్లి గ్రామపంచాయతీ తొమ్మిదవ వార్డులో ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు రోడ్డు గుంతలమయంగా మారి ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. సమస్యపై స్పందించిన వార్డు కౌన్సిల్ నెంబర్ డి.థెరిస్సా సొంత నిధులతో గుంతలమయమైన రోడ్డుకు ట్రాక్టర్ల ద్వారా మట్టి తోలి జెసిపితో చదును చేయించారు. కొత్తపల్లి మిట్ట, చిత్తూరు, పుత్తూరు రోడ్డు నుంచి కొత్తపల్లిలోకి ప్రవేశించే దారిలో గత పదిరోజులుగా కురుస్తున్న వర్షాలకు రోడ్డు గుంతలమయమై వాహనదారులకు, పాదచారులకు అసౌకర్యంగా మారింది. ఈ గుంతలో నీరు చేరడం వల్ల బురదమయంగా తయారైంది. స్పందించిన థెరిస్సా శుక్రవారం రోడ్డుకు మట్టి తోలి మరమ్మతులు చేశారు.

మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపిన ఎంఎల్ఏ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: కర్నూలు జిల్లాలో జరిగిన బస్సు ప్రమాద ఘటన దిగ్భ్రాంతికరమని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ అన్నారు. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్ బస్సు శుక్రవారం వేకువజామున కర్నూలు జిల్లా చిన్నటేకూరు వద్ద ప్రమాదానికి గురై అగ్నికి ఆహుతి కావడంతో పలువురు మరణించడం తీవ్రంగా కలచి వేసిందన్నారు. మరణించిన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని కోరారు.

చిన్నక్క కుటుంబాన్ని ఆదుకుంటాం

ప్రజాశక్తి- కార్వేటినగరం : కార్వేటినగరంలోని పెద్ద దళితవాడికి చెందిన చిన్నక్క పూరి గుడిసె ఇటీవల కురిసిన వర్షానికి కూలిపోయింది. ఈ విషయాన్ని ఎమ్మెల్యే థామస్‌కు సోషల్ మీడియా ద్వారా తెలియపరచడం జరిగింది. దీంతో స్పందించిన ఎమ్మెల్యే తన వ్యక్తిగత కార్యదర్శి అనిల్, కార్వేటినగరం డిప్యూటీ తహశీల్దార్‌ను సంఘటన స్థలానికి పంపించి, ఆమెతో ఫోన్లో మాట్లాడి ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే కలెక్టర్ సుమిత్ కుమార్‌కు విషయాన్ని తెలియజేశారు. కలెక్టర్ స్పందిస్తూ ప్రభుత్వం ద్వారా ఆమెకు ఆర్థిక సహాయం అందిస్తామని తెలిపారు. మండల మాజీ వైస్ ఎంపీపీ రవికుమార్, మండల ఉపాధ్యక్షులు సోమశేఖర్, మండల తెలుగు యువత అధ్యక్షుడు మురళీమోహన్ ఉన్నారు.

రూ.10వేలు ఆర్థికసాయం

ప్రజాశక్తి- గంగాధర నెల్లూరు: ఇబ్బందులో ఉన్న వారికి తన వంతు సహాయం చేయడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని చిత్తూరు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పార్థసారథి నాయుడు అన్నారు. తూగుండ్రం పంచాయతీ బాలయ్యకొత్తూరు గ్రామానికి చెందిన వెంకటేష్ (10) లివర్ సమస్యతో బాధపుతున్నడని, ఈనెల 12న పలు దినపత్రికల్లో వార్త వచ్చిన విషయం తెలిసిందే. బాలుడి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్న పార్థసారథినాయుడు శుక్రవారం ఆ గ్రామానికి వెళ్లి బాలుడి వైద్యచికిత్సల కోసం రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. పంచాయతీ సెక్రటరీ శిరీష, మాజీ సర్పంచ్ నియాజ్ అలీ, గ్రామకమిటీ అధ్యక్షుడు నీరజాక్షలరెడ్డి, శ్రీనివాసులశెట్టి, రాఘవేంద్ర, మహిళా పోలీస్ జయశ్రీ పాల్గొన్నారు.